శ్రీకాకుళం

• శ్రీకాకుళం • ఆమదాలవలస • ఎచ్చెర్ల

ఆకట్టుకున్న వేషధారణలు

శ్రీకాకుళం నగరంలో 80 ఆడుగుల రహదారిలో ఓ కల్యాణమండపంలో శనివారం ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు వేషధారణ పోటీలు జరిగాయి. పురాణ ఇతిహాసాల్లోని పాత్రల వేషధారణలో అందరూ ఆలరించారు. ఈ పోటీలో 75 మంది బాలబాలికలు పాల్గొన్నట్లు ఇస్కాన్ శ్రీకాకుళం ప్రతినిధి లక్ష్మీపతిగౌర్‌దాస్ తెలిపారు. ఆగస్టు 17న పొన్నాడ వంతెన దరి ఇస్కాన్‌లో జరగనున్న కార్యక్రమంలో విజేతలకు బహుమతి ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. – సూన్‌టుడే, శ్రీకాకుళం నగరం

తెరచి ఈనాడు

● **కిన్నెర :** కొత్తపల్లిలో ఒకప్పుడు.. ● **కీర్తన :** ఓ బామ..అయ్యో రామ.. ● **కీర్తన :** శివోహంలోకి ● **మారుతి :** ఏం మాయ చేశావే ● **సూర్యమహల్:** కన్నప్ప ● **ఎస్కీసీ (రామలక్ష్మణ):** మై జేబీ ● **సనమాక్స్:** సూర్య సన్నాఫ్ కృష్ణన్ ● **సరస్వతి :** జాన్‌సియర్ –సూన్‌టుడే, పాతబస్టాండ్

పాలం గట్ల తొలగింపు

శ్రీకాకుళం గ్రామీణం: నైర పంచాయతీ వెంకటాపురంలోని చెరువు ఆక్రమణకు గురైందని గ్రామస్థులు జడేవల గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పోలీసుల సమక్షంలో పాలం గట్లను తొలగించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకున్నట్లు ఎంఐడీఎల్ బీశెజల తెలిపారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై జె.రామ హెచ్చరించారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

పొందూరులో విద్యార్థుల మానవహారం

లావేరులో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

జీలర్‌పేయూలో పరిసరాలు శుభ్రం చేస్తున్న టీసీ రజిని

ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఎమ్మెల్యేలు గొండు శంకర్, ఎన్.ఈశ్వరరావు అన్నారు. శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో శనివారం సర్వత్ర ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ర్యాలీలు, మానవహారాలు చేశారు. – సూన్‌టుడే, లావేరు, కలెక్టరేట్, పొందూరు/గ్రామీణం, జి.సిగడాం, శ్రీకాకుళం గ్రామీణం (సింగుపురం), శ్రీకాకుళం నగరం, గార, ఎచ్చెర్ల

వేతనం అందదు.. ఎదురుచూపు తప్పదు..

– సూన్‌టుడే, పొందూరు, జి.సిగడాం



జి.సిగడాంలో ఉపాధి పనులు చేస్తున్న వేతనదారులు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వేతనదారులకు రెండు నెలలుగా వేతనాలు జమ కాలేదు. మే 15 వరకు చెల్లించిన ప్రభుత్వం ఆపైన్నుంచి బకాయిలు పెడుతూ వస్తోంది. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని వేతనదారులు ఆందోళన చెందుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోజువారీ కూలీ డబ్బులతో జీవనం సాగించే కుటుంబాలు అధికంగా ఉండటంతోపాటు వ్యవసాయ పనులు ఇంకా ఊపందుకోకపోవడంతో ఈ డబ్బులైనా పడుతాయేమోనని ఎదురుచూస్తున్నారు.

నియోజకవర్గ వివరాలు

మండలం	జాబ్‌కార్డులు	వేతనదారులు
జి.సిగడాం	14,927	20,629
ఎచ్చెర్ల	21,328	23,895
లావేరు	17,349	22,306
రణస్థలం	23,835	35,153
పొందూరు	23,835	35,153
ఆమదాలవలస	8,519	12,408
సరుబుజ్జిలి	6,597	7,722
పొందూరు	9,951	16,677

సౌకర్యాల కరవు..

ఉపాధిహామీ పనులు చేసిన వేతనదారులకు బకాయిలతోపాటు పనుల వద్ద సరైన సౌకర్యాలు కరవయ్యాయి. ఇబేవల ఎండలు తీవ్రంగా ఉండటంతో పని ప్రదేశంలో కనీసం నీడ, తాగునీరు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నామని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 7 నుంచి ఎండలు తీవ్రంగా ఉండటంతో పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

త్వరలోనే జమవుతాయి

ఉపాధి పనులు చేసిన వేతనదారులకు త్వరలో వారి ఖాతాలో బకాయి వేతనాలు జమవుతాయి. పనులు చేసే ప్రదేశంలో పలు సౌకర్యాలు ఉండేలా చూడాలని మండలాధికారులకు సూచించాం. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– కె.లోకేష్, ఉపాధిహామీ ఏపీఓ, ఎచ్చెర్ల

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)
9502198883
8008552704

సమస్య: చింతాడ ఎన్సీ కాలనీలో మురుగు నీరు కాలువలు లేకపోవడంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. – శ్రీదేవి, స్థానికులు

సమాధానం: చర్యలు తీసుకుంటాం.

– జాన్సన్, పురం ఏఈ, ఆమదాలవలస

?: పారిశ్రామిక వాడలో రాత్రి సమయంలో కొందరు యువకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. – హరి, స్థానికులు ★: పరిశీలించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. – బాలరాజు, ఎస్సై, ఆమదాలవలస

?: ఉణ్ణవానిపేటలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. – రమణ, స్థానికులు

★: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– టి.రవి, పుర కమిషనర్, ఆమదాలవలస

– సూన్‌టుడే, ఆమదాలవలస పట్టణం

కరలే ప్రమాద సూచిక

సరుబుజ్జిలి మండలంలోని వెలుగు కార్యాలయం వెనుక భాగంలో మరుగుదొడ్డ కోసం గొయ్యి తవ్వారు. గొయ్యి మీద కప్పు విరిగిపోవడంతో అలా వదిలివెట్టారు. అది ప్రమాదకరంగా మారడంతో ప్రమాద సూచికగా అడ్డుగా కర్రలు పెట్టి వదిలేశారు. ఈ విషయాన్ని వెలుగు ఏపీఎం గోవిందరాజులు వద్ద ప్రస్తావించగా గొయ్యిని మట్టితో పూడ్చుతామన్నారు. – సూన్‌టుడే, సరుబుజ్జిలి

అసంపూర్తి భవనం

రణస్థలంలో వెలుగు కార్యాలయం పక్కన గత తెదేపా ప్రభుత్వంలో నిర్మించిన మండల విద్యా వనరుల కేంద్రం అసంపూర్తిగా నిలిచిపోయింది. అప్పట్లో రూ.4 లక్షలతో ప్రారంభించిన భవనం తర్వాత ప్రభుత్వం మారడంతో పనికిరాని మొక్కలతో శిథిలావస్థకు చేరుకుంది. ఈ విషయాన్ని ఎంఈఓ ఎ.త్రినాథరావు వద్ద ప్రస్తావించగా ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే చర్యలు తీసుకుంటామని తెలిపారు. – సూన్‌టుడే, రణస్థలం

పొంచి ఉన్న ప్రమాదం

జి.సిగడాం మండలం గేదెలపేటకు వెళ్లే రహదారిలో గొయ్యి ప్రమాదకరంగా మారింది. రాత్రివేళల్లో గొయ్యి కనిపించకపోవడంతో అవస్థలు పడుతున్నామని, ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని ఆర్‌అండీబీ ఏఈ పీటీ రాజు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – సూన్‌టుడే, జి.సిగడాం

దీపాలు ఆరడం లేదు..

పొందూరు మండలం రాపాకలో వీధి దీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. దీంతో విద్యుత్తు వృథాతోపాటు దీపాలు పాడవుతున్నాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఎంఐడీఎల్ మన్మథరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – సూన్‌టుడే, పొందూరు గ్రామీణం

బురదమయంగా రహదారి

రాగోలుపేట నుంచి భావాజీపేటకు వెళ్లే రహదారి చినుకు పడితే బురదమయంగా మారుతోంది. దీనికి తోడు మార్గంలో పలు చోట్ల ఏర్పడిన గుంతలు ఏర్పడ్డాయి. వాటిల్లోనూ నీరు చేరడంతో స్థానికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండీబీ జేఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు చేపడతామని చెప్పారు. – సూన్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

అందరికీ సంక్షేమం.. కూటమి ధ్యేయం

ఒప్పంగేలో రజకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్

పాతపాలవీధిలో కరపత్రాలు అందజేస్తున్న పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్

శ్రీకాకుళం గ్రామీణం, ఆమదాలవలస పట్టణం, జి.సిగడాం, సూన్‌టుడే: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యేలు గొండు శంకర్, కూన రవికుమార్ పేర్కొన్నారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం సాసాబాడ, ఒప్పంగి, శ్యాంపాలెం గ్రామాల్లో శనివారం 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ★ ఆమదాలవలస పుర పరిధిలోని 15వ వార్డు మౌనింగారివీధి, పాతినవారివీధులల్లో రహదారుల ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించారు. మాజీ పురాధ్యక్షుడు గీతాసాగర్ పాల్గొన్నారు. ★ జి.సిగడాం మండలం మెట్టవలసలో తెదేపా మండలాధ్యక్షుడు రవికుమార్ ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు వివరించారు.

ఆలయాల్లో విశేష అర్చనలు

శ్రీకాకుళం సాంస్కృతిక, సూన్‌టుడే: నగరంలోని వెంకటేశ్వరాలయాల్లో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. చిన్నబజారు రహదారి, టీసీసీబీ కాలనీ, మొండేటి వీధి, రమ్యధారిమల, నారాయణ తిరుమల ఆలయాల్లో విశేష అర్చనలు జరిపించారు. పరిసర ప్రాంతాల్లోని భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

ఆయుధ పూజ

గార, సూన్‌టుడే: బూరవల్లిలో ఉపాధి పేతనదారులు ఏటా పనులు నిలిపివేసిన అనంతరం ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీ. ఈ క్రమంలోనే శనివారం పనికాలంలో మినియోగించిన పలుగు, పారలకు ఆయుధ పూజ చేశారు.

అప్పన్నమ్మతల్లిని దర్శించుకున్న మంత్రి రవీంద్ర



కలెక్టరేట్(శ్రీకాకుళం), సూన్‌టుడే: రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్ల రవీంద్ర పెద్దపాడులోని అప్పన్నమ్మ తల్లిని శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర జంగం సాధికారిక డైరెక్టర్ విభూతి సూరిబాబు, తెదేపా టీసీ విభాగ అధ్యక్షుడు జగదీష్ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. నాయకులు శంకరరావు, సుభాష్ పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగిని కేసులో దర్యాప్తు పూర్తి

శ్రీకాకుళం నేరవార్తాపభాగం, సూన్‌టుడే: శ్రీకాకుళం నగరానికి చెందిన బ్యాంకు ఉద్యోగినిపై నమోదైన కేసులో దర్యాప్తు పూర్తి చేసినట్టు రెండో పట్టణ సీఐ పీ.ఈశ్వరరావు తెలిపారు. ఆమె ప్రస్తుతం ఉద్యోగ రీత్యా వేరొక చోటుకు బదిలీ అయ్యారని చెప్పారు. స్థానికంగా పని చేసిన సమయంలో ఇంటి చిత్రయానికి సంబంధించి ఐరిపిన ఆర్థిక లావాదేవీల్లో వ్యత్యాసంతో ఇరువర్గాల మధ్య వివిదాలు వచ్చాయన్నారు. దాన్ని ఆసరాగా కొందరు ఆమెపై చేర్చిన ప్రాంతంలో 17 కేసులున్నట్టు అనేక ప్రచారం చేస్తున్నారన్నారు. స్థానికంగా శ్రీనివాసరావు అనే వ్యక్తి పిర్యాదు మేరకు మాత్రమే కేసు నమోదు చేశామని, ఈ మేరకు దర్యాప్తు చేసి ఉన్నతాధికారులకు నివేదించామన్నారు.

ఎరువులు అందక నిరసన



దళిపేట పంచాయతీలో శనివారం ఎరువుల పంపిణీ సక్రమంగా జరగకపోవడంతో స్థానిక రైతులు సచివాలయం ఎదుట శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వ్యవసాయాశాఖ ఏడీఏ శ్రీనివాసరావు సాయంత్రం గ్రామానికి వెళ్లి 272 ఎరువుల బ్యాగులు పంపిణీ చేసి, మిగతా 170 సంచులు సోమవారం పంపిణీ చేస్తామని తెలిపారు. –సూన్‌టుడే, పొందూరు/గ్రామీణం

కూటమితో అన్ని వర్గాలకు మేలు.. రణస్థలం: కూటమి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని రాష్ట్ర మంత్రి కొల్ల రవీంద్ర అన్నారు. శనివారం ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన ఆయనను మత్స్యశాఖ, తెదేపా నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలోనే రాష్ట్రంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు.

ఇండియన్ బ్యాంక్ Indian Bank
ఇలాహాబాద్ ALLAHABAD

జోనల్ ఆఫీస్, విశాఖపట్నం, 3వ అంతస్తు, సాయి ట్రేడ్ సెంటర్, స్వాతంత్ర సంగర్, 2వ లైను, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016.

కార్యాలయ ఆవరణ లీజుకు ఇచ్చుటకు ఔచిత్యపు ప్రకటన - శాలంట్రి బ్రాంచ్

ఇండియన్ బ్యాంక్, ఎ. (ప్రముఖ పబ్లిక్ సెక్టార్ బ్యాంక్ 2 టిర్ స్కెడ్యూల్ (టిర్కెట్ట్ తో ఫైనాన్షియల్ టిర్) ఆపరేట్ యూనిటీగల సంస్థ లీజు ప్రాతిపదికన (ఇంతకుముందే నిర్ణయించబడ్డ / నిర్ణాణములో ఉన్న ఆవరణ) శాలంట్రి (గరుడబుజిలి మండలం), శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లో 1700 చదరపు మంచి 1800 చదరపు కార్పెట్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ ప్రాధాన్యత గల పాక్షిక్ కొలతుల్లో వారి శాఖ నెలకొట్టుటకు 15 సంవత్సరాల కాలానికి లీజుకు ఇచ్చుటకు టెండర్లను ఆహ్వానిస్తున్నది. ఇండియన్ బ్యాంక్ పేరిట రూ.250/-లు చెల్లించి (జిరి చెల్లించిన) డిడీలనుపయోగించి విధానంలో 2.21-07-2025 నుండి 11-08-2025 వరకు పైన తెలిపిన చిరునామా నుండి టెండర్ పొందవలసిన పొందగలరు. టిర్లు సమర్పించుటకు ఆఖరి తేదీ 11-08-2025. మిండన సమగ్రమైన మా వెబ్ సైట్ : www.indianbank.in నుండి చేరుకోవచ్చును. బ్యాంకు ఏదైనా లేదా అన్ని ఆహ్వానం తిరస్కరించుటకు ఏకాధికారము మాదనేగే బ్యాంకుకు హక్కు కలదు.

సం/-ఎజిఎమ్, ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, విశాఖపట్నం

పంచాయతీ, సుడా అధికారుల పరిశీలన



సమీక్షలో పాల్గొన్న రెవెన్యూ అధికారులు

శ్రీకాకుళం పంచాయతీ ఆగ్రహారం వద్ద సాగునీటి కాలువ కాప్‌స్టేన్స్‌గారని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీనిపై ఈనెల 12న 'కాప్‌స్టేన్లా.. ఆడినితే చూడ్డాం..' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. శనివారం డీఎల్పీవో, సుడా అధికారులు స్థలాన్ని పరిశీలించి స్థిరాస్తి యజమానితో మాట్లాడి కాలువలో వేసిన మట్టి, గోతులను తొలగించాలని ఆదేశించారు. – సూన్‌టుడే, గార

స్పందనకు వందనం

యంత్రాల సాగుతో ఆదాయం పెంపు



మొక్కజొన్న పైరును పరిశీలిస్తున్న జేసీకే ప్రశాంత కోట్‌బ్యాంకేట్ ఛార్మాక్షి ఆధ్వర్యంలో

సరుబుజ్జిలి, సూన్‌టుడే: గ్రామాల్లో వివిధ రకాల పంటలను సాగు చేసే రైతులు యంత్రాల సాగును వినియోగించుకుంటే ఆదాయం పెరుగుతుందని ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాగ్యలక్ష్మి అన్నారు. వెన్నెలవలస వద్ద యంత్రంతో వేసిన వరి, మొక్కజొన్న పంటలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐరిప్ సీజన్‌లో వరి నాట్లు వేసుకోవడం ఆలస్యమవుతున్న ప్రాంతాల్లో రైతులు చిత్తానాలు, ఎరువులు ఒకేసారి వేసుకునే సీడ్ డ్రిల్ యంత్రాన్ని వినియోగించుకుంటే ఖర్చు తగ్గుతుందని సూచించారు. దీని వల్ల ఎకరానికి సుమారు రూ.6 వేలు ఖర్చు తగ్గుతుందన్నారు. రెడ్డీస్ ఫౌండేషన్ వారు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఈ యంత్రాలను ఉచితంగా ఇచ్చేందుకు అందుబాటులో ఉంచారన్నారు. జేడీకే శాస్త్రవేత్తలు హరికుమార్, రాయ్, రెడ్డీస్ ఫౌండేషన్ కోఆర్డినేటర్లు లావణ్య, శ్రీనివాసరావు, కుమార్ పాల్గొన్నారు.

జీసీ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా గోపాలరావు

గోపాలరావుకు నియామక పత్రం అందజేస్తున్న జీసీ సంఘ జాతీయ అధ్యక్షుడు వెంగళరావు

కలెక్టరేట్(శ్రీకాకుళం), సూన్‌టుడే: టీసీ సంఘ రాష్ట్ర కార్యదర్శిగా శ్రీకాకుళంలోని పెద్దపాడుకు చెందిన కలగ గోపాలరావును జాతీయ అధ్యక్షులు ఎల్.వెంగళరావు నియమించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన జాతీయ మహాసభల్లో నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ టీసీల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

జూదరులకు నెల రోజులు జైలు

పాతపట్నం, సూన్‌టుడే: శ్రీకాకుళం నగర పరిధిలో పోలీసులకు చిక్కిన ఐదుగురు జూదరులకు నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ రెండో తరగతి ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శివరామకృష్ణ శనివారం తీర్పునిచ్చారు. జిల్లా పరివేక్షణ కార్యాలయం ఎదురుగా ఓ కల్యాణమండపం వెనక వైపు ఈనెల 18న జూదమాడుతున్నారని వీరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారి దగ్గర నుంచి రూ.46,970లు, ఐదు చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. వీరి గత చరిత్రను పరిశీలించగా పలు స్టేషన్లలో కేసులు ఉన్నట్లు గుర్తించి ఒకటో పట్టణ ఎస్సై ఎం.హరిశ్వర్ కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి తీర్పు మేరకు వీరిని జిల్లా జైలుకు తరలించినట్టు ఎస్సై తెలిపారు.

బియ్యం సరఫరాలో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి

లావేరు, సూన్‌టుడే: పారసరపరాల శాఖ ద్వారా రేషన్ డిపోలకు పంపిస్తున్న బియ్యం సరఫరాలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మండలానికి చెందిన డీలర్లు గోదా ఇన్‌చార్జి ప్రవీణ్, సీఎంసీడీటీ అరుణలను కోరారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇందులో డీలర్లు మాట్లాడుతూ బియ్యంలో వస్తున్న తరుగు సమస్యపై పిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బియ్యం పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐవీఆర్‌ఎస్ కాల్స్‌పై అవగాహన కల్పించారు. ఉప తహసీల్దార్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు

గత 26 సంవత్సరాల మా కుటుంబం, రాజకీయంగా దిక్షణలవి మరియు పరిపాలన గ్రామ ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తూ అందరి అభిమానాన్ని, చూరగొంటూ ఇప్పుడు మా కంటి అదనపు శ్రీనివాస కిట్టన్న నిర్మించిన సేవలందిస్తూ అందరి మన్ననలు చూరగొనాలని మేము హృదయం జయపరికోరుకున్న శుభంభవత్యాత్మక మా పరమ్ శుభకాంక్షలు....నెరవుతేనేస్తూ...

శ్రీ & శ్రీమతి కిల్లాన జ్యోత్స్న, తిరుమలరావు
సర్పంచ్, దత్తపలస, పొందూరు (మండలం)

మామయ్య - అత్తయ్య
కిల్లాన మురారావు - రాజులమ్మ
MPTC, దత్తపలస
Ex. రాష్ట్ర జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్(AP)

మామగారు కనకమహాలక్ష్మి నాయుడు, MBBS
కుమారుడు: సాయిమణి కనకరావు నాయుడు, B.Tech
అదనపుచేయి వారి భార్య: మాధవిలతారావు
బళ్లారి మండలా, YSRCP వారుపలస
పర్యంగి, తరువాత జగ్గంపేట
మరియు వారిపై మేనల్లుళ్లు, అబ్బాయిలు, గ్రామ ప్రజలు, దత్తపలస గ్రామం

మరదలు
కిల్లాన రామశ్రీకృష్ణ - మామగారు
కిల్లాన సాయిబాబా - కిల్లాన కుటుంబపభిమానులు మరియు బంధుమిత్రులు

రామలక్ష్మి జ్యాయలర్స్
మార్కెట్ రోడ్, పొందూరు

ఆనందసాయి జ్యాయలర్స్
పిల్లరోమాస్ వీధి, శ్రీకాకుళం

పండ్ల తోటలు పెంపకానికి ప్రోత్సాహం

ఉచితంగా మొక్కలు, ఎరువుల పంపిణీ

– సూన్‌టుడే, గార

తొలుగుల్లో నాటుతున్న మొక్కను పరిశీలిస్తున్న ఏపీవో ఏపీకే సంధ్యారాణి

ప్రవహించే వర్షపు నీటిని ఒడిసి పట్టుకొని సాగుకు ఉపయోగించేలా మెట్ట ప్రాంతాల్లో నీటి కుంటల ఏర్పాటుకు చర్యలు చేపడ్తున్న కూటమి ప్రభుత్వం ఇప్పుడు మరో ఆడుగు ముందుకేసి పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహంగా అందిస్తుంది. 5 ఎకరాల లోపు విస్తీర్ణం ఉన్న ఎస్సీ, ఎస్టీలతోపాటు ఇతర వర్గాలకు చెందిన సన్నకారు రైతులకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ, గ్రామీణాభివృద్ధి శాఖ సంయుక్తంగా శత శాతం రాయితీపై వివిధ రకాల పండ్ల మొక్కలు అందిస్తున్నాయి. ఆసక్తి ఉన్న రైతులే మొక్కలు కొనుగోలు చేసుకుంటే ఆ మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించడమే కాకుండా మూడేళ్లపాటు వాటి పోషణకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు ఉచితంగా అందజేసే విధంగా చర్యలు చేపట్టింది. రైతు చేయూత్పిందలల్ల నర్సరీ నుంచి తనకు నచ్చిన పండ్ల రకాల మొక్కలు తెచ్చుకుంటే సరిపోతుంది.

చర్యలు చేపట్టాం...

గార మండలానికి సంబంధించి 95 ఎకరాల్లో తోట పంటలు ఆబివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాం. ప్రస్తుతం 72 మంది రైతులతో 65 ఎకరాల్లో సాగు జరుగుతుంది. రైతులు వారికి నచ్చిన నర్సరీ నుంచి మొక్కలు తెచ్చుకొనే వెసులుబాటు ఉంది.

- సంధ్యారాణి, ఏపీవో, గార మండలం

గుర్తించిన రకాలు	ఎకరానికి అవసరమైన మొక్కలు	మొక్క ధర (రూపాయల్లో)	3వ. నిర్వహణతో మొత్తం ధర (రూ.)
కొబ్బరి	60	90	98,582
మామిడి	70	45	99,840
జీడిమామిడి	70	40	92,106
సపోటా	60	40	88,655
జామ	110	30	1,36,830
యాసిడ్ లైమ్ (నిమ్మ)	110	25	1,36,162
డ్రాగన్	1,800	25	3,08,723
గులాబీ	2,000	25	2,09,860
మల్లి	1,200	25	1,87,672
మునగ	448	40	1,02,426

శాఖ సంయుక్తంగా శత శాతం రాయితీపై వివిధ రకాల పండ్ల మొక్కలు అందిస్తున్నాయి. ఆసక్తి ఉన్న రైతులే మొక్కలు కొనుగోలు చేసుకుంటే ఆ మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించడమే కాకుండా మూడేళ్లపాటు వాటి పోషణకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు ఉచితంగా అందజేసే విధంగా చర్యలు చేపట్టింది. రైతు చేయూత్పిందలల్ల నర్సరీ నుంచి తనకు నచ్చిన పండ్ల రకాల మొక్కలు తెచ్చుకుంటే సరిపోతుంది.

గ్రామాల్లో వైకాపాను బలోపేతం చేయాలి

ఆమదాలవలస పట్టణం, లావేరు, రణస్థలం, సూన్‌టుడే: వైకాపాను గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని వైకాపా నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక వైకాపా కార్యాలయం ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీ సభ్యుల సన్నాహక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం బాబు మ్యూరిటీ మాసం గ్యారంటీపై క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరించారు. ★ లావేరు మండలం మురపాక, ఆరంగి పేట, కేశవరాయినిపాలెం, గంటుకుపేట, చిన్నమురపాక గ్రామ పంచాయతీల్లో పార్టీ లావేరు మండలాధ్యక్షులు రాజీనాయుడు ఆధ్వర్యంలో బాబు మ్యూరిటీ మాసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వ మాసాల కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ★ రావాడలో రణస్థలం మండలాధ్యక్షుడు గొర్లె శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికీ కరపత్రాలు పంచారు.

ఆంధ్రప్రదేశ్ – దేవాదాయ శాఖ, శ్రీకూర్మనాథస్వామి వారి దేవస్థానం
శ్రీకూర్మం గ్రామం, గార మండలం, శ్రీకాకుళం జిల్లా.

బహిరంగ వేలం ప్రకటన

శ్రీకాకుళం జిల్లా, గార మండలం, శ్రీకూర్మం గ్రామం శ్రీకూర్మనాథస్వామి వారి దేవస్థానం పరిధిలోకలిగిన గల ఈ దిగువ పేర్కొనబడిన భూములను 2025-26 మరియు 2026-27 సంవత్సరములకు కౌలుకు తీసుకుని కౌలు తగిన వేలం పాటలు నిర్వహించి అర్హులైన వారికి ఇవ్వబడును. కావున ఆసక్తి గల వారు తమ పేరు, చిరునామా, ఆధార్